# కవితా విరహం

—నార్పరెడ్డి రామిరెడ్డి.

వీరి కవిత్వంలో మంచి మాధుర్యరసం చిప్పిలుతుంది. అందువల్ల మాటిమాటికి వీరిని ఏదన్నా వ్రాయమని బాధిస్తుంటే, పాపం! చిన్న రైతు; అందులోను కొంపలోనుంచి వేరుపడ్డాడు. ఈ సంసార చిక్కుల్లో నిమగ్నుడైన యితను ఎలా కవిత్వం వ్రాయగలడు చెప్పండి. మా బాధ బడలేక ఎప్పుడో తీరికున్న క్షణంలో చేని గట్టుమీద కూర్చొని వ్రాసిన కవిత్వమే యిది. కావున్నే ఇందులో తన ఆవేదనంతా కనిపిస్తుంది. భావమనే కలంతో హృదయాన్ని గుచ్చి వెలికి తెరికిన కవితామృతం. ఇదే నిజమైన కవిత్వం. పూర్వం మధురరసమొలికించిన కవులంతా దరిద్రులే. అందువల్లె వారికవిత్వంలో అమృత రసం జాలు వారిందేమో? 'సత్కవుల్ హాలికులైననేమి' అన్నాడు పోతన. అదే ఆదర్శంగా యీ కవికుమారుడు గ్రహించి పూర్వజన్మ సుకృతి ఫలంగా లభించిన కవితామతల్లిని సేవించి ధన్యుడౌనుగాకయని మా కోరిక.

—సంపాదకుడు.

భూగతఖండమిద్ది బందువు లీర్ష్యాళు
లసరి కాపురంబు అప్పు బొచ్చె
వృత్తిసేవ్య మందు విత్తనాలకు రాదు
కవితనెట్లు వ్రాయగలను నేను.

పరమపవిత్రులై పరగు భారత కర్షక వర్గమందు నం
దరకర నవ్యభావ కవితా లలితాంగిని ప్రేమ కౌగిటన్
పరసిక సూర్యుకొన్న నవపాహిణి చిత్తకు కూడుచేసి ఈ
ధరణిని కావ్య కన్యకను లక్ష్మిక కర్షకవృత్తికిన్ తెరున్.

కన్నులు విచ్చి ఈ విమల కాంతుల వెల్గు ప్రపంచ ఖండమున్
గన్న దినంబు నందె నవకంబయి నీ మృదు హాస రేఖ నా
చిన్ని మనంబు నందు వికసించిన శక్తుల మేలుకొల్పి యే
యున్నత భావ రాజ్యములకో గొనిపోయె నిలాని లోలతన్.

లోకము మాటలే మరచి లోలుడనై నిను గొల్చు వాని నే
కాకిని చేసి నా మధుర కాంక్షల నెల్లను మంటగల్పి దు,
ఖాతులమైన మానసము నందు వసింపగ లేకపోతివా
నీ కొరకై తపించు నొక నిష్టుర జీవిని ప్రేమ జూడవా.

చింతల వంతలం జవికి చిత్తము భ్రాంతి కలంగి పో "విషా
దాంతము" వ్రాసి మందర రసా స్మృతులందు ఫలించు స్నేహమే!
అంతముచేసి నా హృదయమందు సమాధి యొనర్చుకొంటె నా
యంతట మూర్ఖుడున్నె కవితా క్షమియించుమి నాదు కృత్యముల్.

నీ మధురంపు కాంక్షయు మదిన్ కలిగిందగ నీదు ప్రేమతో
కోమల భావ మాధురుల కూర్చుకొనం దలపోసినంత బా
ధా మయమైన నా బ్రదుకు దారులు రూపము దాల్చి నిల్చి దే
వీ! నను కార్మిక దీక్షము చలింపగ జేయు ధితాంక రాక్షసిన్.

లేమిడి సంసార క్షేమి దోచగనిక
కష్టాల గ్రుంగు నా కాంతి గాంచి
ప్రతిదిలు వ్రాయించి పైకమిచ్చిన దిన
దాత క్రౌర్యైక తీక్ష్ణత దలంచి
కడుపు నిండుగ గడ్డి గాదము లేక ము
ఒక్క చిక్కినయట్టి పసుల గాంచి
సర్కారు పన్నుకై జప్తిల జేయు గ్రా
మాధికారుల కఠినమతి దలంచి

ధనిక వర్గంపు దౌర్జన్యతల గలంగి
నీదు లేక వాడెదు పరి పైరు గాంచి
కనలి కృశియింతు దౌర్భాగ్య కర్షకుండ
నీమధుర స్నేహ మేనెట్లు నిలుప గలను.

నీదు భావనలో మున్గిపిదుచ లేని
మందిర స్వప్న రాజ్యాల సాక్షి పోవు
హృదయమున బాడు లోకంపు సోదులు రేగి
చెడ్డ కలయయి మార్గము తీసికొంచు.

# దేవదాస్-

—ధరణికోట శ్రీరాం.

నెల్లూరు Art centre వారు తే 12-6-42 దిన దేవదాస్ నాటకం ప్రదర్శించారు.

మాతృక బెంగాలీ: ప్రదర్శించింది ఆంధ్రానువాదం. వంగానికి ఆంగ్లవిపలిలేపమకు మనకన్నా చాలా సన్నిహిత బాంధవ్యం. ఇంగ్లీషు శిక్షణలో పోకడలు, వ్యాపాలు, అక్కడక్కడ యీనాటకంలో స్ఫురించుట మంచేలేదే. మొత్తంమీద అనువాదమైనా, అద్యంతం Gripping గానే వుంది.

బసవరాజు గారి పద్దెలు, పాటలు ప్రయోగించారు. పందూరివారి ఒకటొంకే పాట - "కాదు 'కామాక్షీ!' పాటకూడాను. సంగీతం ఒక్కమాత్ర ఎక్కువైనట్టు కనిపించింది. ఎంకిపాట మనోహరంగావున్నా, అభిప్రాయం వ్యక్తీకరించగాలేదు. కళావిలయుంచారి చిన్నవ్యాపియంలో వ్యక్తిత్వం పామరుడనైన నాదృష్టికి గ్రాహ్యంకాలేదు.

దేవదాసు: రెడ్డిగారు దేవాన్ని బాగా Study చేశారు. పోషించారుకూడాను. "నన్ను ప్రేమించేవారు యెవ్వరున్నారీ ప్రపంచంలో!" అనే Situation లో హృద్యోగము, Pathos న్, బహు చక్కగా స్ఫురింపజేశారు. Delivery ఇంకా కొంచెం స్ఫుటంగాను, ప్లోగాను, వుండా లనిపించింది. వీరికి సంగీతంమీద మోజాలేకుంటే ఇంకా బావుంటుంది.

మన్నీలాల్: సంగీతం ప్రాప్యంగావుంది. ముఖంలో భావస్ఫురణ లోపించింది. అయినా ఆ Character కు అది అంత కొరవగా కనిపించలేదు. ఎప్పుడూ ఆనందంలో యీదులాడుతుండే వేషం. వీరి పెదవులమీది విషాదపు నీడలు కొంచెంగా పోపరుచుల్లో మరిగివుంటే వేషం మరి వచ్చివుండేది.

పార్వతి: మొదటినుంచి ఆఖరువరకు చక్కగా అభినయించింది. వాక్చక్యము, యిన్ స్టింక్టు, గల్లనటి "సంగీతం వద్దమ్మా! మరి ఆరోంగాలీకర్త్రులు నీకనలేవద్దు. ఏనాటికైనా వుచ్ఛస్థితికి వస్తావులే. అయితే నెల్లూరులోమాత్రం నాటకాలు వేయకుతల్లి!"

చంద్రముఖి: రెండుపాటలు కమ్మగా పాడింది. స్టేజిమీద ధీమాతో నటించగల నని పించింది. వాచకంకూడా శుంగమని మోగిస్తుంది. హృదయాన్ని కండ్లలోకినుంచి ప్రదర్శించగల ప్రభావం వుంది.

Charcter make-up లో టి. వి. రమణారెడ్డిగారూ (ధర్మదాస్) హాస్యవైద్యుడూ (జట్కావాలా) విశిష్టత చూపించారు. వేషధారణమంటేయేంటో చూపగలిగారు. మరి జట్కాసాహెబు వేషం కల్పితలేని నిర్మాల్యం సహజంగా వుండింది.

నాటకం మొత్తంమీద Effcetive గానే వుండింది. అయితే చాలాపొడుగండీ! కత్తెర తగిలితే యింకా రుచిస్తుంది

TRADE MARK PROP:- P. P. REGISTERED REMEDY.

గాంధి క్రీస్ ష్టోరు,

[illegible]



# డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.

## యస్. కె. వేలు & సన్సు

(గడియారాలు - కంటిఅద్దాలు)

ఎలక్ట్రిక్ క్లాక్సు, గోడగడియారాలు, చేతిగడియారాలు, టేబిల్ మీద ఉంచుకునే మున్నగు అన్నిరకముల గడియారాలు, కంటి అద్దములు ప్రేములు అన్ని మావద్ద దొరుకును.

యస్. కె. వేలు అండ్ సన్సు,

ట్రంకురోడ్డు - నెల్లూరు.

## నమ్మకమైన నగలదుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, కొత్తరకాలు.

★ సీటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?

గుండాల వెంకట సుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు :: నెల్లూరు.

(బ్రాంచి - ట్రంకురోడ్డు, నెల్లూరు)

## కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి, మేహవ్యాధులు, ఉబ్బసం, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స: తెలుగులో ఉచిత - వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటర్ జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా

## కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాత నివారిణీ డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు.)

పక్షవాతం, రుద్రవాతం, చప్పి, తిమ్మిర్లు త్వరలో గ్యారంటీగ కుదుర్చును. కా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్ మార్కుగల మా మందు మాత్రమే వాడుడు. యింతకుమించిన ప్రపంచములో లేదు.

౦ రోజులకు ఔషధముల సెట్ రూ. 8-1-0

ప్యాకింగు పోష్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య.

నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు

183 కాకర్లవారివీధి, నెల్లూరు.

